ప్రజాజ్యోతి
ఆదివారం । 28 । ఏప్రిల్ । 2024
ఖమ్మం

### మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు

# పర్యటనను జయప్రదం చేయండి

ఖమ్మం ఏప్రిల్ 27 ప్రజాజ్యోతి.

ఖమ్మం పార్లమెంట్ అభ్యర్థి నామ నాగేశ్వరరావు గెలుపుకు ఉద్యమకారులు కృషి చేయాలని ఈ సందర్భంగా వాళ్లు కోరారు అదే విధంగా ఏప్రిల్ 29, 30 తారీకుల్లో మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు ఖమ్మం వస్తున్న సందర్భంగా ఆ కార్యక్రమాన్ని కూడా ప్రజలు జయప్రదం చేయాలని ఈ సందర్భంగా ఒక ప్రకటనలో మాజీ ఉద్యమకారులు టిఆర్ఎస్ సీనియర్ నాయకులు తెలియజేసినారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నామ నాగేశ్వరరావు గెలుపుకు తమ వంతు బాధ్యతగా ఇంటింటా ప్రచారం చేసి తమ అమూల్యమైన ఓటును కారు గుర్తుకి వేయాలని వాళ్లు సందర్భంగా అన్నారు ఈ కార్యక్రమంలో ఉప్పల వెంకటరమణ, బొమ్మెర రామ్మూర్తి, సుబ్బారావు పగడాల నరేందర్, ఎస్ కె నాగులు మీరా, కొరివి ధనలక్ష్మి జిల్లా బి.ఆర్.ఎస్ మహిళా విభాగం నాయకురాలు మరియాకు కుమారి, గొరిల్లా నరసింహారావు లింగబోయిన సతీష్ , పోతురాజు రమాదేవి,అచ్యుతారావు, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.




# ఘనంగా బిఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవం

## బతికినంత కాలం జిల్లా ప్రజలతోనే - గెలిపించండి మీ గొంతుకనవుతా...

**- విలేకరుల సమావేశంలో ఖమ్మం బిఆర్ఎస్ పార్లమెంట్ అభ్యర్థి నామ నాగేశ్వరరావు, మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, ఎమ్మెల్సీ తాతా మధు**




ఖమ్మం ప్రతినిధి, ఏప్రిల్ 27 ప్రజాజ్యోతి :

నేను ఖమ్మం జిల్లా రైతు బిడ్డను, ఇక్కడే పుట్టి పెరిగి ఇక్కడే బతికాను, వారితోనే నిత్యం కలిసి మెలిసి జీవితాంతం ఉంటాను. నా తల్లి పుట్టిన ఊరు కొక్కిరేణి గ్రామం. నా గొంతిలో ప్రాణం ఉన్నంత కాలం నా ప్రజలతోనే, వారి మధ్యలోనే ఉంటా... ఈ ఎన్నికల్లో మీ ఆశీర్వాదంతో మళ్లీ పార్లమెంట్ కు వెళ్లి ప్రజా సమస్యలపై కొట్లాడి మరింత అభివృద్ధికి కృషి చేస్తానని బీఆర్ఎస్ ఖమ్మం పార్లమెంట్ అభ్యర్థి నామ నాగేశ్వరరావు పేర్కొన్నారు. పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా శనివారం ఖమ్మం జిల్లా పార్టీ కార్యాలయంలో జరిగిన విలేకర్ల సమావేశంలో నామ మిగతా 4లో

# ఖమ్మంలో హీరో వెంకటేశ్ ఎన్నికల ప్రచారం!




ఖమ్మం ఏప్రిల్ 27 ప్రజా జ్యోతి.

ఖమ్మం కాంగ్రెస్ పార్లమెంట్ అభ్యర్థి రామసహాయం రఘురామిరెడ్డి ఎన్నికల ప్రచారంలో టాలీవుడ్ హీరో వెంకటేశ్ పాల్గొంటారని ఆ పార్టీ నాయకులు తెలిపారు. ఇందుకు గాను రఘురామిరెడ్డి వర్గీయులు షెడ్యూల్ ఖరారు చేస్తున్నారు. దీనిపై కాంగ్రెస్ అధిష్ఠానం అధికారిక ప్రకటన చేయాల్సి ఉంది. తన వియ్యంకుడి గెలుపు కోసం ఎన్నికల ప్రచారంలో పాల్గొనాలని వెంకటేశ్ నిర్ణయించుకున్నట్లు తెలుస్తోంది

# రఘురాంరెడ్డి భారీ విజయానికి కార్యకర్తలంతా సైనికుల్లా పనిచేయాలి..

## పాలేరు సమావేశానికి హాజరైన మాజీ మంత్రి సంభాని, పీసీసీ పరిశీలకులు

ఖమ్మం ప్రతినిధి, ఏప్రిల్ 27 ప్రజాజ్యోతి :



ఈ లోక్ సభ ఎన్నికల్లో కాంగ్రెస్ కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు అన్నారు. శనివారం నగరంలోని ఎస్ ఆర్ గార్డెన్స్ లో ఖమ్మం, టీ సీ వీ రెడ్డి ఫంక్షన్ హాల్ లో పాలేరు నియోజకవర్గ స్థాయి కాంగ్రెస్ ముఖ్య నాయకుల సమావేశాల్లో మంత్రులు మాట్లాడారు. అసెంబ్లీ ఎన్నికల్లో 50 వేల ఓట్ల మెజారిటీతో గెలిపించారని, ప్రజలకు ఎప్పుడూ రుణపడి ఉంటామని..లోక్ సభ ఎన్నికల్లో రఘు రాం రెడ్డిని ఇంతకు నాలుగు రెట్ల మెజారిటీతో పట్టం కట్టాలని, నేటి మా పదవులు మిగతా 3లో

### యువత జీవితాలను నాశనం చేస్తున్న

# బెల్టు షాపులను రద్దు చేయాలి

## పిఓడబ్ల్యు జిల్లా కార్యదర్శి ఆవుల మంగతాయి డిమాండ్

తిరుమలాయపాలెం, ఏప్రిల్ 27, ప్రజా జ్యోతి :




ఖమ్మం జిల్లా వ్యాప్తంగా విచ్చలవిడిగా గ్రామాలలో బెల్టు షాపులు నడుపుతున్నారని వీటి వలన యువతి, యువకులు తాగుడుకు బానిసలై మానప్రాణాలకు రక్షణ లేకుండా పోతుందని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ అనుబంధ, ప్రగతిశీల మహిళా సంఘం. పి. ఓ .డబ్ల్యు ఖమ్మం జిల్లా కార్యదర్శి ఆవుల మంగతాయి అన్నారు. శనివారం పిండిప్రోలు గ్రామంలో ప్రగతిశీల మహిళా సంఘం పాలేరు డివిజన్ కమిటీ జనరల్ బాడీ సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొని యువకులు విచ్చలవిడిగా తాగి నిండు ప్రాణాలను కోల్పోతున్నారని ఆమె అన్నారు. రాష్ట్రంలో మద్యానికి తోడుగా డ్రగ్స్, గంజాయి, నాటు సారా తదితర మత్తు పానీయాలకు అలవాటు పడి అనేక కుటుంబాలు ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నారని యువత జీవితాలను నాశనం చేస్తున్న బెల్ట్ షాపులను రద్దు చేయాలని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే బెల్టు షాపులను రద్దు చేస్తానని వాగ్దానం చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎందుకు చేయట్లేదని ఆమె ప్రభుత్వాన్ని విమర్శించారు. వాగ్దానం చేశారు కానీ అమలుకు ఎందుకు నోచుకోలేదు, మిగతా 4లో

# విద్యుత్ ఘాతంతో మూడు ఆవులు మృతి

## నేలపైన విద్యుత్ వైర్లు
## విద్యుత్ శాఖ నిర్లక్ష్యంతోనే ఘటన
## ఆరోపిస్తున్న బాధితులు

కారేపల్లి, ఏప్రిల్ 27, ప్రజా జ్యోతిబీ

విద్యుత్ శాఖ అధికారుల నిర్లక్ష్యానికి నోరులేని మూగజీవాలు బలయ్యాయి. వాటితో తమ వ్యవసాయాన్ని సాగిస్తున్న రైతు కుటుంబాలు బోరున వినిపిస్తున్నాయి. వారం రోజులు గడిచినా



నేలపైన విద్యుత్ తీగలు ఉండడం విద్యుత్ శాఖ నిర్లక్ష్యానికి పరాకాష్టగా కనిపిస్తుంది. దీనికి సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. సింగరేణి మండల పరిధిలోని సూర్య తండా గ్రామానికి చెందిన భానోత్ రామ్ చంద్, బాదావత్ హనుమాన్, బానోత్ మోతిలాల్ లకు చెందిన మూడు ఆవులు ఇదే గ్రామానికి చెందిన బానోతు లక్ష్మణ్ పొలంలో నేలపై ఉన్న విద్యుత్ తీగలకు తగిలి మృత్యువాతపడ్డాయి. శనివారం ఉదయం మేత కోసం వెళ్లిన ఆవులు ఒకదాని వెంట ఒకటి నేలపై ఉన్న విద్యుత్ తీగలు తగలడంతో అక్కడికక్కడే కుప్పకూలి చనిపోయాయి. ఇటీవల కురిసిన వర్షాలకు తీవ్ర గాలి దుమారం తోడవడంతో ఎక్కడికి అక్కడ విద్యుత్ స్తంభాలు ధ్వంసం అయ్యాయి. ఈ నేపథ్యంలో సూర్య తండాలో వ్యవసాయ భూములలో సైతం అనేక విద్యుత్ స్తంభాలు నేలకొరిగాయి. ఈ విషయమై అదే రోజు సంబంధిత విద్యుత్ శాఖ అధికారులకు రైతులు, గ్రామస్తులు తెలియజేశమన్నారు. అయితే విద్యుత్ అధికారులు కొంతమేరకు మాత్రమే విద్యుత్ తీగలను సరిచేసి మిగిలిన వాటిని అలాగే వదిలేశారు. దీంతో లక్ష్మణ్ పొలంలో ఉన్న విద్యుత్ తీగలు సరిచేయకుండానే వాటికి విద్యుత్ సరఫరా చేశారు. దీంతో మూడు ఆవులు మృతి చెందాయి అని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. ఒక్కొక్క ఆవు విలువ 40 వేల వరకు ఉంటుందని బాధిత రైతులు బోరున విలపిస్తూ విద్యుత్ శాఖ నిర్లక్ష్యంతోనే ఈ ఘటన జరిగిందని పేర్కొంటున్నారు. సత్వరమే విద్యుత్ తీగలు మరమ్మత్తులు చేసి నష్టపోయిన తమకు పరిహారం చెల్లించాలని బాధిత రైతులు డిమాండ్ చేస్తున్నారు.

# కాంగ్రెస్ అభ్యర్థిని అత్యధిక మెజార్టీతో గెలిపించండి

## గుగులోతు శ్రీనునాయక్

కారేపల్లి, ఏప్రిల్ 27, ప్రజా జ్యోతి:

ఖమ్మం పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి రామ సహాయం రఘురామరెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని సింగరేణి మండల కాంగ్రెస్ నాయకులు శ్రీను నాయక్ అన్నారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ 100 రోజులలో ఐదు గ్యారంటీలను అమలు చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీకి దక్కిందన్నారు. రాబోయే కాలంలో దేశ ప్రజలందరూ సుభిక్షంగా ఉంటూ రాష్ట్రానికి కేంద్రం నిధులు తీసుకొని రావాలంటే తప్పనిసరిగా పార్లమెంట్ స్థానానికి పోటీ చేసే కాంగ్రెస్ అభ్యర్థి గెలవాల్సిన అవసరం ఉందన్నారు. సంస్కరణలకు మారుపేరుగా కాంగ్రెస్ ప్రభుత్వం పాలన, తెలంగాణ రాష్ట్రంలో నియంత పాలన చరమగీతం పాడిన కాంగ్రెస్ కేంద్రంలో సైతం రాహుల్ గాంధీని ప్రధానిని చేసేదిశగా ప్రతి కార్యకర్త కృషి చేయాలన్నారు. కాంగ్రెస్ అభ్యర్థిని ప్రకటించడంతోటే ప్రజల్లో నూతన ఉత్సాహం వెలువడిందన్నారు. కార్యకర్తలు సైతం శక్తి వంచన లేకుండా పూర్తిస్థాయిలో పనిచేసే అత్యధిక మెజారిటీ రఘురామరెడ్డికి దక్కేల పని చేయాలని కోరారు.



# నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే మట్టా రాగమయి



పెనుబల్లి, ఎప్రిల్ 27, ప్రజాజ్యోతి:

పెనుబల్లి మండలం గంగాదేవిపాడు గ్రామ కాంగ్రెస్ నాయకులు మాళోతు రాధాకృష్ణ కుమారునికి ఇటీవల వివాహం జరగగా శనివారం నూతన వధూవరులు అయిన చంద్రకాంత్ మౌనిక లను సత్తుపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ ప్రత్యేకంగా కలుసుకొని వారి దాంపత్య జీవితం నిండు నూరేళ్లు సంతోషంగా ఉండాలని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మాళోతు రాధాకృష్ణ కుటుంబ సభ్యులతో పాటుగా మండల కాంగ్రెస్ నాయకులు, గ్రామ నాయకులు పాల్గొన్నారు.

# ఉచితంగా మజ్జిగ పంపిణీ చేయడం అభినందనీయం

## కల్లూరు ఎంపీడీవో చంద్రశేఖర్

కల్లూరు ఏప్రిల్ 27(ప్రజా జ్యోతి):

కల్లూరు బస్టాండ్‌లో 60 రోజులపాటు దాతల సహకారంతో ప్రయాణికులకు, ఆర్టీసీ సిబ్బందికి ఉచితంగా మజ్జిగ పంపిణీ చేయడం అభినందనీయమని కల్లూరు ఎంపీడీవో దాసరి చంద్రశేఖర్ అన్నారు.ఉచిత మజ్జిగ పంపిణీ కార్యక్రమం 26 వ రోజుకు చేరుకున్న సందర్భంగా శనివారం బత్తులపల్లి పంచాయతీ సెక్రెటరీ ఏ.రాజశేఖర్ రెడ్డి తన దాతృత్వంతో ప్రయాణికులకు ఉచితంగా మజ్జిగ పంపిణీ చేయాలని సంకల్పంతో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎంపీడీవో ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రయాణికులకు మజ్జిగ అందజేశారు.భానుడి భగభగ లతో ప్రయాణికులు డిహైడ్రేషన్ కు గురికాకుండా ఉండేందుకు దాతలు ముందుకు వచ్చి ప్రతిరోజు వారికి ఉచితంగా మజ్జిగ పంపిణీ చేయడం చాలా సంతోషకరమైన విషయమని అన్నారు. సత్తుపల్లి డిపో మేనేజర్ యు రాజ్యలక్ష్మి కృషితో గత మూడు సంవత్సరాలుగా వేసవిలో ప్రయాణికులకు,ఆర్టీసీ సిబ్బందికి చల్లని మినరల్ వాటర్ తో పాటు మజ్జిగ కూడా అందించడం హర్షనీయం అన్నారు.ఏ బస్టాండ్ లో ప్రయాణికులకు ఇంత మంచి సౌకర్యాలు లేవని ఇంతటి బృహత్తర కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన సత్తుపల్లి డిపో యాజమాన్యానికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. బత్తులపల్లి పంచాయతీ సెక్రెటరీ ఏ రాజశేఖర్ రెడ్డి దాతృత్వాన్ని ఆయన ఈ సందర్భంగా కొనియాడారు. ఇలాంటి మంచి కార్యక్రమాలు ముందు కూడా చేపట్టాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో కల్లూరు ఎంపీఓ సురేష్ బాబు,పంచాయతీ సెక్రెటరీ కృష్ణారావు, తదితరులు పాల్గొన్నారు.



# కేసీఆర్ పర్యటనను విజయవంతం చేయండి..

## ఎస్కే గౌసుద్దీన్



కారేపల్లి, ఏప్రిల్ 27, ప్రజా జ్యోతి:
పార్లమెంట్ ఎన్నికలలో బిఆర్ఎస్ పార్టీ ఖమ్మం నియోజకవర్గం అభ్యర్థిగా పోటీ చేస్తున్న నామా నాగేశ్వరరావు గెలుపును కాంక్షిస్తూ ఈ నెల 29 తారీకు సోమవారం నాడు ఖమ్మం జిల్లాలో మాజీ సీఎం కేసీఆర్ చేయనున్న బస్సు యాత్ర పర్యటనను విజయవంతం చేయాలని జిల్లా మైనారిటీ నాయకులు ఎస్కే గౌసుద్దీన్ బి ఆర్ ఎస్ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. సింగరేణి మండల కేంద్రంలో శనివారం ఆయన మాట్లాడుతూ నామా గెలుపు కోసం ప్రతి ఒక్క కార్యకర్త ఇప్పటినుండి అలుపెరగని సైనికుడిలా పనిచేయాలని కోరారు. బి ఆర్ ఎస్ అభ్యర్థిని గెలిపిస్తే లోక్ సభ లో ఖమ్మం జిల్లా సమస్యలను వినిపించి, ఆ సమస్యల పరిష్కారానికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తారని, అందుకే బిఆర్ఎస్ అభ్యర్థిని గెలిపించాలని కోరారు.

# నేడు సత్తుపల్లిలో జరిగే సభను విజయవంతం చేయాలి..

## కాంగ్రెస్ తల్లాడ మండల అధ్యక్షులు కాపా సుధాకర్..



తల్లాడ, ఏప్రిల్ 27 (ప్రజా జ్యోతి న్యూస్):
పార్లమెంట్ ఎన్నికలు సందర్భంగా సత్తుపల్లిలోని మాధురి ఫంక్షన్ హాల్ లో జరిగే కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ బూత్ లెవెల్ సమావేశానికి నాయకులు, కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయాలని తల్లాడ మండల కాంగ్రెస్ అధ్యక్షులు కాపా సుధాకర్ పిలుపునిచ్చారు. ద
శనివారం ఆయన మాట్లాడుతూ సమావేశానికి సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి, నాయకులు మట్టా దయానంద్ విజయకుమార్, ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ పార్లమెంటరీ అభ్యర్థి రామసహాయం రఘురామిరెడ్డి హాజరుకానున్నారని తెలిపారు. గారు విచ్చేస్తున్నారు. మండల కాంగ్రెస్, తెదేపా, సిపిఐ, సిపిఎం నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

# తల్లాడలో వాహనాలను తనిఖీచేసిన వైరా సీఐ సాగర్..

తల్లాడ, ఏప్రిల్ 27, ప్రజా జ్యోతి న్యూస్ :
దేశవ్యాప్తంగా పార్లమెంట్ ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున తల్లాడలో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో కల్లూరుకు వెళ్లే రోడ్డులో చెక్ పోస్ట్ ను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా శనివారం ఆ చెక్ పోస్ట్ ను వైరా సర్కిల్ ఇన్స్పెక్టర్ నునావత్ సాగర్ పరిశీలించారు. అనంతరం ఆయన వాహనాలను తనిఖీ చేశారు. మండుటెండలో సైతం వాహనాలను క్షుణ్ణంగా పరిశీలించారు. సిఐ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు తప్పనిసరిగా పత్రాలు కలిగి ఉండాలని, ఎన్నికల నిబంధనలు పాటించాలని సూచించారు. అక్రమంగా మద్యం, నగదును తరలిస్తే చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట వైరా ఎస్సై వంశీకృష్ణ భాగ్య రాజ్, నాగుల్ మీరా, పోలీస్ సిబ్బంది ఉన్నారు.




# రఘురాంరెడ్డి భారీ విజయానికి కార్యకర్తలంతా సైనికుల్లా పనిచేయాలి..

(మొదటి పేజీ తరువాయి)

ప్రజల చలువ అని అన్నారు. అధికార మదం, అహంకారం తో విర్రవీగిన బీఆర్ఎస్ పాలకులకు ఓటర్లు చెంప చెల్లుమనిపించారని, ఈ ఎన్నికల్లో కూడా మళ్ళీ ఇదే జరుగుతుందని ధీమా వ్యక్తం చేశారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఇచ్చిన సోనియమ్మ కోసమైనా రాష్ట్రంలోని అన్ని ఎంపీ స్థానాల్లో కాంగ్రెస్ ను గెలిపించుకోవాలని కోరారు. మతోన్మాద బీ జే పీ సర్కారు ను గద్దె దించుదాం అని పిలుపునిచ్చారు. పాలేరు సమావేశానికి మాజీ మంత్రి సంభాని చంద్రశేఖర్ హాజరవగా.. లోక్ సభ అభ్యర్థి రఘురాం రెడ్డి సాదరంగా ఆహ్వానించారు. కాంగ్రెస్ విజయానికి ముమ్మర కృషి చేస్తానని సంభానీ ప్రకటించారు.కాంగ్రెస్ నగర అధ్యక్షుడు మహ్మద్ జావేద్, కాంగ్రెస్ ఖమ్మం రూరల్ మండలాధ్యక్షులు కళ్లెం వెంకట రెడ్డిల అధ్యక్షతన జరిగిన ఈ సమావేశాల్లో.... కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, పీ సీ సీ నుంచి పాలేరు నియోజకవర్గ పరిశీలకులు అశోక్ గౌడ్, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వర రావు, సీనియర్ నాయకులు మద్దినేని స్వర్ణకుమారి, మద్ది శ్రీనివాస రెడ్డి, రామ సహాయం నరేష్ రెడ్డి, మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య, నల్లమల వెంకటేశ్వర రావు, జెడ్పీటీసీ బెల్లం శ్రీనివాస్, ఎం పీ పీ వజ్జా రమ్య, మంగీలాల్, పలువురు కార్పొరేటర్లు, కాంగ్రెస్ ప్రజా ప్రతినిధులు, సీ పీ ఐ నాయకులు దండి సురేష్, మహ్మద్ మౌలానా, సలాం, జానీ మియా, సీపీఎం నాయకులు యర్రా శ్రీకాంత్, విక్రమ్, జబ్బార్, నవీన్ రెడ్డి, అధిక సంఖ్యలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన సెక్టార్ ఎన్నికల అధికారి



కారేపల్లి, ఏప్రిల్ 27, ప్రజాజ్యోతి:
సింగరేణి మండల పరిధిలోని విశ్వనాథపల్లి లో ఏర్పాటు చేసిన పార్లమెంట్ పోలింగ్ కేంద్రాలను సెక్టార్ ఎన్నికల అధికారి నరేందర్ శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన స్థానిక అధికారులతో పోలింగ్ కేంద్రాలకు సంబంధించిన సమాచారాన్ని అందజేశారు. జరుగుతున్న ఏర్పాట్లను పరిశీలించి సంతృప్తిని వ్యక్తం చేశారు. ఓటర్లకు అవసరమైన అన్ని మౌలిక సదుపాయాలను సమకూర్చాలని పంచాయతీ కార్యదర్శి సీమను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పలువురు పోలింగ్ సంబంధించిన అధికారులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే రాగమయిని మర్యాదపూర్వకంగా కలిసిన పసుపులేటి

కల్లూరు ఏప్రిల్ 27, ప్రజా జ్యోతి:
సత్తుపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్‌ని కల్లూరు మండలం కిష్టయ్య బంజర గ్రామం(



కాంగ్రెస్ బూత్‌కమిటీ) కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు అభిమానులు శనివారం మర్యాద మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. గ్రామ సమస్యలు, గ్రామానికి డెవలప్మెంట్ నిధులు మంజూరు చేయాలని గ్రామ పెద్దలు కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఎమ్మెల్యేకి విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పసుపులేటి శ్రీను,జగం నరసింహారావు,కంభంపాటి పుల్లాచారి,రామదుగు పురుషోత్తం,వాడపల్లి శ్రీను, భూక్యా బాలకృష్ణ,పసుపులేటి శివ,జగం నరేష్,సతెనపల్లి శ్రీరాములు,భూక్య బాలకృష్ణ ఎల్లంకి సూర్యం,కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# బిజెపితోనే బీసీలకు న్యాయం

ఖమ్మం ఏప్రిల్ 27 ప్రజా జ్యోతి.
దేశంలో బిజెపితోనే ఓబీసీలకు న్యాయం జరుగుతుందని, వినోద్ రావు ఉదయం బీసీ సన్నాహక సమ్మేళనంలో చెప్పారు. ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షులు వీరు గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన సమ్మేళనంలో మాట్లాడుతూ మోడీ నాయకత్వంలో దేశం పురోగమనంలో ఉంటే, వచ్చే ఎన్నికల్లో మంచి మెజారిటీ వస్తే అయన రిజర్వేషన్లు తీసేస్తారని కాంగ్రెస్ తప్పుడు ప్రచారం చేస్తోందని అయన అన్నారు.
ఈ సమావేశంలో పాల్గొన్న మాజీ మంత్రి విజయ రామారావు మాట్లాడుతూ పేదరికం, వివక్ష పోవడానికి కృషిచేస్తున్న మోడీని గెలిపించడం ప్రజల సామాజిక, నైతిక బాధ్యత అన్నారు. ఈ కార్యక్రమంలో ఓబిసి రాష్ట్ర కన్వీనర్ శ్రీనివాస్, భాను ప్రకాష్, రేఖ సత్యనారాయణ, జ్వాలా నరసింహారావు,రుద్ర మాధవ్, బోయినపల్లి చంద్రశేఖర్, సుధాకర్, అల్లిక అంజయ్య, సరస్వతి తదితరులు ఇందులో పాల్గొన్నారు.

# ఘనంగా బీఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవం

(మొదటి పేజి తరువాయి)

మాట్లాడారు. గత రెండు ఎన్నికల్లో మంచి మెజార్టీతో గెలిపించి పార్లమెంటుకు పంపితే పార్లమెంట్లో తెలంగాణ గొంతుకనై విభజన హామీలు, ప్రాజెక్టులు, నిధులు, అనేక సమస్యలపైన గళాన్ని పార్లమెంట్లో వినిపించి వాటిని సాధించానని చెప్పారు.

ఎక్కడికి వెళ్లినా.. నా పోరాటం జిల్లా ప్రజల గురించే ఆలోచన చేసుకుంటానని తెలిపారు. రైల్వేలైన్లు, జాతీయ రహదారులు, రైల్వేస్టేషన్ అభివృద్ధి, సిసి రోడ్లు వివిధ పథకాల కింద జరిగిన అభివృద్ధి వెనుక తన కృషి ఉందన్నారు. కేంద్రంపై పోరాటం చేయడం వల్లనే ఎన్నో సాధించామని చెప్పారు. తన తల్లి గారిది తిరుమలాయ పాలెం మండలం కొక్కిరేణి గ్రామమని, 10వ తరగతి వరకు పాల్వంచలో, ఇంటర్ కొత్తగూడెంలో చదివానని నామ గుర్తుచేశారు. ప్రజాసేవలోనే ముందుకు సాగుతున్నానని, మళ్లీ ఆశీర్వదించి పార్లమెంట్ కు పంపాలని కోరారు.తన తండ్రి నామ ముత్తయ్య ట్రస్ట్ ద్వారా పెద్ద ఎత్తున సేవా కార్యక్రమాలు చేసిన సంగతి తెలిసిందేనని పేర్కొన్నారు. నమ్మశక్యం కాని విధంగా ఎంతో అభివృద్ధి చేసిన కెసిఆర్ కు అండగా నిలవాల్సిన సమయం ఆసన్నమైందని చెప్పారు. తెలంగాణ గొంతుక పార్లమెంట్లో వినిపించాలంటే బీఆర్ఎస్ ఎంపీలు చేయ వలసిన బాధ్యత అందరిపైనా ఉందని నామ చెప్పారు.

**-మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ మాట్లాడుతూ...**

రెండు దశాబ్దాలుగా ఖమ్మం జిల్లా ప్రజలతో అవినాభావ సంబంధం కలిగి ఉన్న నామను గెలిపించాల్సిన బాధ్యత అందరిపైనా ఉందన్నారు. ఆయన గెలుపు ద్వారా మరింత అభివృద్ధి జరుగుతుందని చెప్పారు. ఈ నెల 29,30 తేదీల్లో జరిగే కేసీఆర్బస్సుయాత్ర కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

**రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర మాట్లాడుతూ...**

60 ఏళ్ల పాటు ప్రజల్ని గోసపెట్టిన కాంగ్రెస్ ను తరమాలని అన్నారు. ఈ సమయంలో నామ లాంటి నాయకుడు లోక్సభలో ఉండాలని, తద్వారా తెలంగాణ మరింత అభివృద్ధి సాధిస్తుందని అన్నారు. అన్ని సమస్యలకు పరిష్కారం లభిస్తుందని చెప్పారు. అలవికాని హామీలుతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ వంద రోజుల్లోనే ప్రజల విశ్వాసం కోల్పోయిందని వద్దిరాజు రవిచంద్ర అన్నారు కాంగ్రెస్ పార్టీ వల్ల ఒరిగేది ఏమీ లేదని, ఉన్న ఏకైక రాజ్యసభ సీటును కేసీఆర్ బిసిలకు ఇచ్చారని, కెసిఆర్ ను బీసీలంతా కాపాడుకోవాలని అన్నారు. విలేఖర్ల సమావేశంలో మాజీ ఎమ్మెల్యే కొండబాల కోటేశ్వరరావు, ఉప్పల వెంకటరమణ, ఉద్యమ నాయకులు బొమ్మెర రామ్మూర్తి, సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.







# బీఆర్ఎస్ కు ప్రజలే తగిన గుణపాఠం చెప్తారు

## ఐదు గ్యారంటీలు అమలు చేసి చూపించిన ఘనత కాంగ్రెస్ పార్టీది

## ఇచ్చిన హామీలను విస్మరించింది బీఆర్ఎస్ పార్టీ

## పార్లమెంట్ ఎలక్షన్ తర్వాత బీఆర్ఎస్ కనుమరుగవుతుంది



బోనకల్, ఎప్రిల్ 27, ప్రజాజ్యోతి:

ప్రభుత్వం ఏర్పడిన అనతి కాలంలోనే సంక్షేమ పథకాల అమలులో దేశంలోనే తెలంగాణ మొదటి స్థానంలో ఉందనీ పిసిసి సభ్యులు పైడిపల్లి కిషోర్ కుమార్ అన్నారు. శనివారం మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బీఆర్ఎస్ పార్టీపై నిప్పులు చెరిగారు.ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీ పదేళ్ల పాలనను గాలికి వదిలేసి తెలంగాణ ప్రగతిని అడ్డుకుంటున్న బీఆర్ఎస్ కి వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు.అర్హులైన ప్రతి నిరుపేదకు ఆరు గ్యారంటీలలో ఇప్పటికే సీఎం రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ఆధర్యంలో ఐదు గ్యారంటీలను అమలు చేస్తున్నామని తెలిపారు.రైతుల పేరుతో రాజకీయం చేస్తూ ఆగం చేయాలని చూస్తే బీఆర్ఎస్ తోకలు కట్ చేస్తామంటూ వారు హెచ్చరించారు. అనంతరం మాట్లాడిన మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గాలి దుర్గారావు మాట్లడుతూ బీఆర్ఎస్ తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డరు. తెలంగాణ సెంటిమెంట్తో ప్రజలను పదేళ్లు మోసం చేసిన బీఆర్ఎస్కు ప్రజాక్షేత్రంలో గుణపాఠం తప్పదని దుర్గారావు హెచ్చరించారు.పదేళ్లలో ఊరికి కనీసం ఒక ఇల్లు కూడా కట్టలేని వారు మాట్లాడడం చుస్తే విడ్డూరంగా ఉందన్నారు.ఇప్పటికే ఐదు గ్యారంటీలను అమలు చేశామని,ఎలక్షన్ కోడ్ తర్వాత మరో పూర్తీ చేస్తామని అన్నారు.జెడ్పీ ఛైర్మెన్ వారి పార్టీ ఉనికిని కాపాడుకోవడం కోసం పిచ్చి ఎక్కినట్టు మాట్లాడుతున్నరని అన్నారు. తెలంగాణ ప్రజలకు వారి హయాంలో పథకాలు అమలు చేయడం చేతకాలేదు కాబట్టి వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో తమ పార్టీ కి ఎక్కడ డిపాజిట్లు కూడా దక్కవని అయోమయంలో పడ్డారనీ,ఎలక్షన్లు పూర్తీ అవ్వగానే బీ ఆర్ ఎస్ కనుమరుగు అవుతుందని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో కలకోట సొసైటీ చైర్మన్ కర్నాటి రామకోటేశ్వరావు, వైస్ ఎంపీపీ గూగులోతు రమేష్, మాజీ సర్పంచ్ చిలక వెంకటేశ్వర్లు, ఎస్సీ సెల్ అధ్యక్షుడు మారుపల్లి ప్రేమ్ కుమార్, శాస్త్రి, తిరుపతిరావు,బద్రు నాయక్,సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# బెల్టు షాపులను రద్దు చేయాలి

## పిఓడబ్ల్యు జిల్లా కార్యదర్శి ఆవుల మంగతాయి డిమాండ్

(మొదటి పేజి తరువాయి)

ప్రభుత్వం మధ్యాన్ని కేవలం ఆదాయ వనరులు గానే చూస్తుందని, జిల్లాలో హాస్పటల్లు, విద్యాలయాలు లేని గ్రామాలు చాలా ఉన్నాయని అన్నారు. జిల్లాలో మంచినీరు లేని గ్రామాలు ఉన్నాయి కానీ బెల్ట్ షాపులు లేని గ్రామం లేవని ఆమె ప్రభుత్వాన్ని విమర్శించారు. మహిళలకు 2500 మా లక్ష్మి పథకం అమలు చేస్తానని మాటలు చెప్పి కోటలు దాటుతున్నాయని అన్నారు. తక్షణమే జీవనభృతి 2500 రూపాయలను అమలు చేయాలని మహిళల అకౌంట్లోకి జమ చేయాలని ఆమె అన్నారు. మద్యం మత్తులో తల్లి. చెల్లి. అక్క తేడా తెలియని పరిస్థితిలో యువత ఉంది దీనికి నిదర్శనం బెల్ట్ షాపులని వెంటనే రద్దు చేయాలని ఆమె అన్నారు. ప్రగతిశీల మహిళా సంఘం పిఓడబ్ల్యూ పాలేరు డివిజన్ కార్యదర్శి గోకినపల్లి సరోజన అధ్యక్షతన జరిగిన జనరల్ బాడీ లో సీనియర్ నాయకురాలు గొడుగు ముత్తమ్మ, కుంభజడ భారతమ్మ, గౌని పద్మ, తదితరులు పాల్గొన్నారు.

# తనిఖీలలో భారీగా పట్టుబడ్డ నగదు

ఖమ్మం రూరల్, ఏప్రిల్ 27 ప్రజాజ్యోతి

ఖమ్మం రూరల్ పరిధిలోని వెంకటగిరి క్రాస్ రోడ్ వద్ద పోలీసులు నిర్వహిస్తున్న వాహనాల తనిఖీలో ఏలాంటి పత్రాలు/ బిల్లులు లేకుండా ఆర్టీసీ బస్సులో తరలిస్తున్న 42.86,290/- లక్షల రూపాయలు సీజ్ చేసి ఆదాయపు పన్ను శాఖ అధికారులకు సమాచారం ఇచ్చినట్లు పోలీస్ కమిషనర్ సునీల్ దత్ తెలిపారు. లోకసభ సాదారణ ఎన్నికల నేపథ్యంలో కమిషనరేట్ పరిధిలో తనిఖీలు ముమ్మరం చేయడం జరుగుతుందని , అందులో భాగంగా ఈరోజు వెంకటగిరి క్రాస్ రోడ్ వద్ద సిఐ అంజలి తమ సిబ్బందితో నిర్వహిస్తున్న తనిఖీలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా , సూజతనగర్ మండలానికి చెందిన ఓ వ్యక్తి మిర్యాలగూడ నుండి మణుగూరు వెళ్తున్న ఆర్టీసీ ఎక్స్ప్రెస్ బస్సులో ఎన్నికల నియమావళి విరుద్ధంగా బిల్లులు లేకుండా నగదుతో ప్రయాణి స్తుండగా గుర్తించి నగదు సీజ్ చేయడం జరిగిందన్నారు.



# ఇల్లు కూల్చివేత యత్నం చట్ట విరుద్ధం .. మహిళలపై దాడులు తగవు

## నిందితులను కఠినంగా శిక్షించి బాధితులకు రక్షణ కల్పించాలి

## తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర స్టీరింగ్ కమిటీ చైర్మన్ డాక్టర్ కె.వి. కృష్ణారావు డిమాండ్.

## సంఘటన స్థలాన్ని సందర్శించిన ప్రజా సంఘాలు , మహిళా సంఘాలు





ఖమ్మం, ఏప్రిల్ 27, ప్రజా జ్యోతి :

కోర్టు పరిధిలో కేసు నడుస్తుండగా ఈ స్థలం తమదని ఆరోపిస్తూ కొందరు రియల్ ఎస్టేట్ మాఫియా కు చెందిన వ్యక్తులు శుక్రవారం ఉదయం సుమారు 9 గంటల ప్రాంతంలో ఖమ్మం నగరంలోని శ్రీనగర్ కాలనీ 15వ లైన్ చివరి లో ఉన్న ఇంటిని రెండు జెసిబి లు , ఒక డోజర్ నూ తీసుకొని , ఇల్లు కూల్చి వేతకు ప్రయత్నించటం , ఆ సమయంలో ఇంటిలో ఉన్న మహిళలపై కర్రలతో మరియు రాళ్లతో దాడులకు పాల్పడటం భావ్యం కాదన్నారు . వెంటనే నిందితులను అరెస్టు చేసి , రిమాండ్ కు తరలించి , బాధితులకు రక్షణ కల్పించాలని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర స్టీరింగ్ కమిటీ చైర్మన్ డాక్టర్ కె వి కృష్ణారావు డిమాండ్ చేశారు . శనివారం సంఘటన స్థలానికి ప్రజా సంఘాలు , మహిళా సంఘాలతో కలిసి సందర్శించి మాట్లాడారు . కోర్టు పరిధిలో ఇంటికి సంబంధించిన వివాదం ఉండగా చట్టాన్ని తమ చేతులలోకి తీసుకోవడం సమంజసం కాదని , ఖమ్మం నగరంలో పెరుగుతున్న రియల్ ఎస్టేట్ మాఫియా ఆగడాలకు ఇది ఒక నిదర్శనం అన్నారు . పోలీసులు వారితో పాటు ఉన్నతాధికారులు , ప్రజా ప్రతినిధులు ఈ విషయంపై దృష్టి సారించి బాధితులకు న్యాయం చేకూర్చాలని కోరారు . స్థానిక పోలీసులు కొందరు , మరి కొందరు రాజకీయ నాయకులు ఇందులో కుమ్మక్కైనట్లు కనిపిస్తోందని వారు ఆరోపించారు . వీరి వెనక బడా రాజకీయ నేతలు ఉండటం వల్ల ఈ మాఫియా ఈ విధంగా రెచ్చిపోయిందని తెలిపారు . నిన్న మొన్నటి వరకు బి ఆర్ ఎస్ పార్టీలో ఉండి ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీలో చేరిన వ్యక్తుల ప్రమేయం ఉందన్నారు . ఈ విషయంలో న్యాయం జరిగే వరకు తాము వివిధ రూపాలలో ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని అన్నారు . జిల్లాలో న్యాయం జరగకుంటే రాష్ట్రస్థాయిలో కూడా తాము ఉద్యమిస్తామన్నారు . వీర నారీమణుల ఆశయ సాధన సమితి జిల్లా అధ్యక్షురాలు ఉపేంద్ర బాయి , జిల్లా ప్రధాన కార్యదర్శి ఝాన్సీ , తెలంగాణ ఉద్యమకారుల ఫోరం భద్రాద్రి – కొత్తగూడెం జిల్లా కన్వీనర్ విక్టోరియా , బీసీ మహిళా సంఘం నాయకురాలు రెడ్డి బోయిన వరలక్ష్మి , ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ ప్రజాసంఘాల ఐక్యవేదిక కన్వీనర్ ఎస్.కె .నజీమా లు మాట్లాడుతూ ఇంటిలో మహిళలు ఉండగా కొందరు దుండగులు ఇల్లును కూల్చివేతకు ప్రయత్నించటం , మహిళలపై కర్రలు రాళ్లతో దాడులు పాల్పడటం హేయమైన చర్య అన్నారు . ఖమ్మం జిల్లా లో ముగ్గురు మంత్రులు ప్రాతినిధ్యం వహిస్తున్నారని , ఆ మంత్రులు దీనిపై వెంటనే దీనిపై స్పందించి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు . ఇలాంటి సంస్కృతి ఖమ్మం జిల్లాలో చోటు చేసుకోవటం భయభ్రాంతులకు గురిచేస్తున్న విషయాన్ని గమనించాలని సూచించారు . ఈ మహిళలకు తమ మహిళా సంఘాలు అండదండలుగా ఉంటాయని , పోలీసులు దీనిపై ఎలాంటి ఒత్తిడి లకు లోను కాకుండా చట్టపరమైన చర్యలను తీసుకోవాలని కోరారు . ఈ కార్యక్రమంలో లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బానోతు బద్రునాయక్ , ఐక్య వేదిక ముఖ్య సలహాదారులు , రిటైర్డ్ సీఐ పుల్లూరి నాగయ్య , వివిధ ప్రజా సంఘాలు , మహిళా సంఘాల నాయకులు పద్మ, దినకుమారి , ఉష , ఝాన్సీ , చందు , కృష్ణవేణి, సుశీల బాయ్ , స్వాతి , రవీందర్ నాయక్ , వీరన్న నాయక్ పాల్గొన్నారు.

---

### ఖమ్మం మీద మోడీ ప్రత్యేక దృష్టి

# ఈ గడ్డ బిడ్డను... నన్ను దీవించండి

## – బీజేపీ అభ్యర్థి తాండ్ర వినోద్‌రావు



ఖమ్మం ప్రతినిధి, ఏప్రిల్ 27, ప్రజా జ్యోతి:

తెలంగాణాలో గత పదేళ్లుగా నిర్లక్ష్యానికి గురైన ఖమ్మం మీద ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ ప్రత్యేక దృష్టి కేంద్రీకరించారని, వారి ద్వారా ఇక్కడి అభివృద్ధికి, ఉద్యోగాల కల్పనకు ఈ గడ్డ బిడ్డగా కృషిచేస్తానని ఖమ్మం పార్లమెంటు బీజేపీ అభ్యర్థి తాండ్ర వినోద్ రావు అన్నారు. ఖమ్మంలో శనివారం సాయంత్రం జరిగిన రోడ్ షో లో మాట్లాడుతూ–తాను నామినేషన్ పేపర్లు సమర్పించిన రోజు రక్షణ మంత్రి రాజ్ నాథ్ సింగ్ ని ఖమ్మం పంపారని, 29న బీజేపీ జాతీయ అధ్యక్షుడు నడ్డా ని కొత్తగూడెం పంపుతున్నారని, ప్రజల దీవెనలు ఉంటే స్వయంగా మోడీ నే వస్తారని




ప్రజల హర్షధ్వానాల మధ్య చెప్పారు. యావత్ దేశం అభివృద్ధి పథంలో దూసుకుపోతుంటే, ఇక్కడ సరైన ఎంపీ లేకపోవడం వల్ల ఈ ప్రాంతంలో ఒక్క ఫ్యాక్టరీగానీ, చెప్పుకోదగ్గ విద్యా సంస్థగానీ, వైద్యశాల గానీ రాలేదని అయన అన్నారు. "ఈ గడ్డ బిడ్డగా ఇక్కడి సమస్యలు తెలుసు.బైటి నుంచి వచ్చిన వాళ్లకు మన ఇబ్బందులు ఏమి తెలుస్తాయి? నాకో అవకాశం ఇస్తే అభివృద్ధి పథంలో ఖమ్మం ను ముందు వరుసలో నిలుపుతానని అన్నారు. పిండి లేకపోయినా రొట్టెలు చేస్తానని కాంగ్రెస్ మాయ మాటలు చెప్పి అధికారంలోకి వచ్చి ప్రజలను మోసం చేసిందని వినోద్ రావు ఆరోపించారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన ఆరు గ్యారెంటీలు గాల్లో కలిసిపోయాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో త్రీ టౌన్ అధ్యక్షుడు కె లక్ష్మీనారాయణ, యువమోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి ఈదుల వీరభద్రం, జంగిలి రమణ, అంకతి పాపారావు, రవీందర్, పమ్మి అనిత, శాసనాల సాయిరాం, బీకం నాయక్ తదితరులు పాల్గొన్నారు.

---

# 100 శాతం ఓటింగే లక్ష్యంగా...

# "ఓటర్ చైతన్య బైక్ యాత్ర"




పెనుబల్లి, ఏప్రిల్27 (ప్రజాజ్యోతి): పెనుబల్లి మండల పరిధిలోని వి.యం బంజర పట్టణంతో పాటు పలు ప్రాంతాల్లో ఖమ్మం జిల్లా కల్లూరు మండలం చెన్నూరు గ్రామానికి చెందిన ప్రభుత్వ ఉపాధ్యాయుడు దంతాల సుధాకర్ "ఓటర్ చైతన్య బైక్ యాత్ర" ను ప్రదర్శించారు. ఈ సందర్భంగా సుధాకర్ మాట్లాడుతూ గత ఎన్నికల్లో పట్టణ ప్రాంతాల్లో ఓటింగ్ శాతం తక్కువగా నమోదు అయిందని. కాబట్టి రాబోయే ఎన్నికల్లో 100 శాతం ఓటింగ్ జరిగే విధంగా ప్రజలను చైతన్య పరచాలని ఈ బైక్ యాత్రను ఏప్రిల్ 24 న ఖమ్మం కలెక్టర్ గారిచే ప్రారంభించబడిందని అన్నారు. ఈ సందర్భంగా శనివారం వి.యం బంజరలో పలు ప్రాంతాలలో ప్రజలకు మైక్ ద్వారా, కరపత్రాలు ద్వారా అవగాహన పర్చడం జరిగిందని తెలిపారు. సీ విజిల్ యాప్ గురించి వివరించి అందరూ తప్పనిసరిగా ఓటు వేయాలని కోరారు.

# మీతో నడుస్తా.. అందరికీ అండగా నిలుస్తా..

## – కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి రఘురాంరెడ్డి

## – తెల్లవారుజామునుంచే పటేల్ స్టేడియంలో వాకర్లతో కలిసి ప్రచారం షురూ..

ఖమ్మం ప్రతినిధి ఏప్రిల్ 27 ప్రజాజ్యోతి



అపుడే తెలతెలవారుతుండగా..మెడలో కాంగ్రెస్ కండువా వేసుకుని..అందరినీ ఆప్యాయంగా పలకరిస్తూ.. వాకర్లతో అడుగులేస్తూ..క్రికెట్ క్రీడాకారులతో కలిసి కాసేపు బ్యాటింగ్ చేసి..ఉత్సాహం నింపారు. ప్రచారంలో తనదైన శైలిలో దూసుకుపోయారు రఘు రాం రెడ్డి.

సీపీఐ, సీపీఎం బలపర్చిన కాంగ్రెస్ ఖమ్మం లోక్ సభ అభ్యర్థి రామసహాయం రఘురాం రెడ్డి శనివారం ఉదయం 6 గంటల నుంచే ప్రచార పర్వం మొదలెట్టారు. కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు పువాళ్ల దుర్గాప్రసాద్, సీనియర్ నాయకులు మద్దినేని స్వర్ణకుమారి, మువ్వా విజయ బాబు, నిరంజన్ రెడ్డి లతో కలిసి నగరంలోని సర్దార్ పటేల్ స్టేడియానికి చేరుకున్నారు. అక్కడ వాకింగ్ చేస్తున్న వారితో కలిసి ..ముందుకు నడుస్తూ.. అక్కా, అన్నా అంటూ అందరినీ ఆప్యాయంగా పలకరిస్తూ.. హస్తం గుర్తుపై ఓటేసి.. తనను భారీ మెజారిటీ తో గెలిపించాలని అభ్యర్థించారు. మైదానంలో క్రీడాకారులతో కలిసి కాసేపు క్రికెట్ ఆడి, ఇండోర్ షటిల్ కోర్టులో గేమ్ ఆడి అందరినీ ఉత్సాహ పరిచారు. మైదానం లో సీపీఎం సీనియర్ నాయకులు పొన్నం వెంకటేశ్వర్లు, సుబ్బారావు తదితరులు ఆయన్ను మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా రఘురాం రెడ్డి వాకర్లను ఉద్దేశించి మాట్లాడుతూ.. ప్రజాసేవకే పోటీ చేస్తున్నానని, అందరికీ అండగా ఉండాలని అభయమిచ్చారు. ఈ కార్యక్రమాల్లో కాంగ్రెస్ నగర అధ్యక్షులు మొహమ్మద్ జావిద్, కార్పొరేటర్లు చావా నారాయణ, మిక్కిలినేని మంజుల నరేందర్, నాయకులు కొత్త సీతారాములు, కొప్పుల చంద్రశేఖర రావు, మద్ది కిషోర్ రెడ్డి, హుస్సేన్, వడ్డెబోయిన శ్రీనివాస్, నెల్లూరు చంద్రయ్య, వాకర్స్ క్లబ్ బాధ్యులు మలీదు నాగేశ్వరరావు, కేతినేని కృష్ణారావు, ప్రతిభా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

---

# ప్రభుత్వం అనుమతించిన విత్తనాలను, ఎరువులను మాత్రమే అమ్మాలి

## ఎరువుల దుకాణాలను తనిఖీ చేసిన జిల్లా వ్యవసాయ అధికారి విజయనిర్మల

తిరుమలాయపాలెం, ఏప్రిల్ 27, ప్రజా జ్యోతి :






తిరుమలాయపాలెం మండలంలోని, పిండిప్రోలు దమ్మాయిగూడెం, పాతర్లపాడు, సుబ్లెడ్, బచ్చోడు, రాజారాం, బీరోలు, గ్రామాలలో జిల్లా వ్యవసాయ అధికారి విజయనిర్మల ఎరువుల దుకాణాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వ్యవసాయ అధికారి మాట్లాడుతూ... దుకాణదారులు విత్తనాలు, ఎరువులు విక్రయిస్తున్నప్పుడు రైతులకు కచ్చితంగా ఒరిజినల్ రసీదును ఇవ్వాలని ప్రభుత్వం అనుమతించిన విత్తనాలనే అమ్మాలని సూచించారు. స్టాక్ బోర్డు పై వివరాలను ఎప్పటికప్పుడు ఆన్లైన్లో పొందుపరచాలని తెలిపారు. బిల్ బుక్కులను, స్టాక్ రిజిస్టర్లను పరిశీలించారు. అనంతరం ఎరువుల గోదాములకు వెళ్లి ఏ ఏ ఎరువులు ఎంత స్టాక్ లో ఉన్నాయని తనిఖీ చేశారు. దుకాణదారులు ఎరువులు, పురుగుమందులు,విత్తనాలు అధిక ధరలకు అమ్మితే కఠినమైన చర్యలు తప్పవని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి నారెడ్డి సీతారామరెడ్డి పాల్గొన్నారు.

# లింగమార్పిడి వ్యక్తులకు (ట్రాన్స్ జెండర్ పర్సన్స్) ఓటరు అవగాహన సదస్సు

ఖమ్మం ప్రతినిధి, ఏప్రిల్ 27, ప్రజా జ్యోతి:




మహిళా అభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఈరోజు ట్రాన్స్ జెండర్లకు ఓటర్ అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. %×ఖూాజ% జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని మీటింగ్ హాల్లో ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అడిషనల్ కలెక్టర్ రెవిన్యూ శ్రీ. మధుసూదన్ నాయక్ గారు, %ఱ=ఖూ% సన్యాసయ్య గారు, డిస్ట్రిక్ట్ ఎంప్లాయిమెంట్ ఆఫీసర్ శ్రీరామ్ గారు మరియు డిస్ట్రిక్ట్ వెల్ఫేర్ ఆఫీసర్ రాంగోపాల్ రెడ్డి గారు పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో అధికారులు మాట్లాడుతూ ప్రతి వ్యక్తి ఓటర్ గా నమోదు చేసుకోవాల్సిన ఆవశ్యకత గురించి, పోలింగ్ రోజున తప్పక ఓటు హక్కు వినియోగించుకునే అవసరాన్ని మరియు ఎలక్షన్ కమిషన్ యొక్క విధివిధానాలను ఉల్లంఘించిన ఎడల మరియు ఓటర్లను ప్రోలోబపరిచే కార్యక్రమాలు జరుగుతున్నప్పుడు సి-%జఱస్త్రఱశ్రీ% యాప్ ద్వారా ఫిర్యాదు చేసే విధానాన్ని సమగ్రంగా వివరించడం జరిగింది. అట్లాగే ఓటు హక్కు ద్వారా తమకు నచ్చిన ప్రజా ప్రతినిధులు ఎన్నుకునే అవకాశం రాజ్యాంగం కల్పించిందని తెలియజేసినారు. జిల్లాలో ఓటు హక్కు కలిగి ఉన్న ప్రతి ట్రాంజెండర్ మే 13న ఓటు హక్కు వినియోగించుకొనుటకు గాను సదస్సులో అధికారులు వారికి అవగాహన కలిగించినారు. ఈ కార్యక్రమంలో జిల్లా లోని ట్రాన్స్జెండర్ లు పాల్గొని ఓటరు అవగాహనా సదస్సును విజయవంతం చేశారు.

# ట్రాఫిక్ సిబ్బందికి చలువ కళ్ల అద్దాలు అందజేసిన పోలీస్ కమిషనర్

ఖమ్మం ప్రతినిధి,ఏప్రిల్ 27, ప్రజా జ్యోతి



ట్రాఫిక్ పోలీస్ సిబ్బందికి చలువ కళ్ల అద్దాలు (కూలింగ్ గ్లాసెస్) ను పోలీస్ కమిషనర్ సునీల్ దత్ అందజేశారు.రోజురోజుకు పెరుగుతున్న ఎండ తీవ్రత దృష్టిలో పెట్టుకొని హైదరాబాదు కు చెందిన వై పి ఎస్ హాస్పిటల్ డాక్టర్ యాకుబ్ పాషా షేక్ వితరణ గా అందజేసిన చలువ అద్దాలను పోలీస్ కమిషనర్ సునీల్ దత్ చేతుల మీదుగా అందజేశారు.మండుతున్న ఎండలో డ్యూటీ చేస్తున్న ట్రాఫిక్ సిబ్బంది ఇబ్బందులు తలెత్తకుండా ముందు జాగ్రత్తగా కూలింగ్ గ్లాసెస్ ఉపయోగించుకోవాలని పోలీస్ కమిషనర్ సూచించారు.కార్యక్రమంలో ట్రాఫిక్ ఏసీపీ శ్రీనివాసులు, ట్రాఫిక్ సీఐ మోహన్ బాబు, ఎస్సైలు రవి, సాగర్ పాటు ట్రాఫిక్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఇది ఆర్ఆర్ఆర్ చాయ్.. ఎంతో స్పెషలోయ్...



ఖమ్మం ఏప్రిల్ 27 ప్రజాజ్యోతి

సీపీ ఐ, సీపీఎం బలపర్చిన కాంగ్రెస్ ఖమ్మం లోక్ సభ ఎంపీ అభ్యర్థి రామ సహాయం రఘురాం రెడ్డి (ఆర్ ఆర్ ఆర్ )శనివారం ఉదయం ప్రచారం లో భాగంగా.. ఇలా ఓ హెూటల్ లో చాయ్ కాచారు. నగరంలోని టీ డీ పీ కార్యాలయం ఎదుట ఉన్న హెూటల్ కి కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు పువాళ్ళ దుర్గా ప్రసాద్, సీనియర్ నాయకులు మద్ధినేని స్వర్ణ కుమారి, మువ్వా విజయ్ బాబు, ముద్ధిరెడ్డి నిరంజన్ రెడ్డి, కాంగ్రెస్ నగర అధ్యక్షుడు మహమ్మద్ జావేద్ తదితరులతో కలిసి వెళ్లారు. అక్కడ..వంట శాల వద్ద గరిట చేతబట్టి సలసలా.. మరుగుతున్న టీ ని చక్కగా కలిపేసి ఆపై ఎంచక్కా..గ్లాస్ లోకి పోసి అందించారు. ఇలా అందరితో మమేకమవుతూ..రఘురాం రెడ్డి తన ప్రచార పర్వంలో దూసుకుపోతున్నారు. అక్కడే అల్పాహారం గావించి తనదైన శైలిలో ఆకట్టుకున్నారు.